

మానవ వనరుల విభాగంపై సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో మానవ వనరుల అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిటైర్డ్ జిఎం ఎం.నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు. వివిధ పరిశ్రమల్లో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కోవిడ్ తరువాత వివిధ కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ కృత్రిమ మేధపై ఎక్కువగా ఆధారపడి ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సందేహాలకు సమాధానాలను ఇచ్చారు. అనంతరం ఆదిత్య యాజమాన్యం నాగిరెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎ.విజయ భార్గవి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జైల్‌భరో ఉద్రిక్తం

- కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నం
- పోలీసులు, ఉద్యమకారులకు మధ్య వాగ్వాదం
- పలువురు నాయకుల అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగానికి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మంగళవారం చేపట్టిన జైల్‌భరో కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. నగరంలోని ఇంద్రపాలెం లాకుల నుంచి అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా ప్రారంభమై నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు, అఖిలపక్ష నాయకులకు మధ్య తోపులాటలు, వాగ్వాదం చోటుచేసుకుంది. 'సమస్యలపైనా పరిష్కరించండి జైలులోనైనా పెట్టండి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 2 టౌన్ సిఐ నాగేశ్వర్ నాయక్ అధ్వర్యంలో పోలీసులు అఖిలపక్ష నాయకులను అరెస్టు చేసి రెండవ పట్టణ పోలీసు స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, టిఎన్‌టియుసి నాయకులు గదుల సాయిబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నరాల శివ మాట్లాడుతూ రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్టు రాష్ట్రంలో 2 లక్షల మంది కార్మికులు, ఉద్యోగులు పెరిగిన ధరల కనుగుణంగా వేతనాలు, సౌకర్యాలు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెలు చేస్తుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర అంటూ ఆటలాడుతుంటున్నారని విమర్శించారు. ఇంటి పన్నులు, విద్యుత్ ఛార్జీలు, చెత్త పన్ను, నిత్య వసరాల ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలను, నిరుద్యోగాన్ని జగన్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా పెంపుదల చేసి ప్రస్తుతం వేతనాలు పెంచమనేసరికి ఎస్మా చాటున దాక్కుని ఆకలి కడుపులతో సమ్మె చేస్తున్న ఉద్యోగులపై నిర్బంధం ప్రయోగించడం దారుణం అన్నారు. తక్షణం అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం పరిధిలోంచి తొలగించాలని, మున్సిపల్ కార్మికులకు ధరల కనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, సమగ్రశిక్ష ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, మినిమం టైమ్ స్కేల్, రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను గనక పరిష్కరించకపోతే ఎస్మా ప్రయోగించిన ముఖ్యమంత్రులకు పట్టిన గతే జగన్‌కి కూడా పడుతుందని హెచ్చరించారు. పోరాడే కార్మికులకు, ఉద్యోగులకు అండగా కాకినాడ అఖిలపక్షం వెన్నంటి నిలుస్తుందని, డిమాండ్లు పరిష్కరించేంతవరకు మీతో కలిసి పోరాడుతామని మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నక్క ఈశ్వరి, చంద్రమళ్ల పద్మ ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెక్కా రమణి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కూరాకుల సింహాచలం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవిఎస్.శ్రీనివాస్, సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడిశెట్టి వెంకటరమణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దారపురెడ్డి క్రాంతి, ఐఎఫ్‌టియు జిల్లా కమిటీ సభ్యులు మల్లాడి భైరవ స్వామి, నగర కమిటీ సభ్యులు కొప్పనాతి నరసింహాస్వామి తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంగ సూరిబాబు, చెక్కల అమృత్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వరలక్ష్మి, భవాని, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓల్లు రాజబాబు, కె.వీరబాబు, ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి జిత్తుగా శ్రీనివాస్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వర్మ, ఎఐసిసిటియు జిల్లా నాయకులు నరసరాజు పాల్గొన్నారు.


కలెక్టరేట్ గేటును నెట్టుతున్న కార్యకర్తలు, అడ్డుకుంటున్న పోలీసులు



టూ టౌన్ స్టేషన్‌లో అరెస్టు అయిన నాయకులు

కాకినాడ పార్లమెంటు బరిలో సునీల్

- వైసిపి నుంచి పోటీకి సై
- ముచ్చటగా మూడుసార్లూ ఓటమే..

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి



ప్రముఖ పారిశ్రామిక వేత్త చలమలశెట్టి సునీల్ మరోసారి తన రాజకీయ అదృష్టాన్ని పరీక్షించు కునేందుకు సిద్ధపడుతున్నారు. ఇప్పటికే ముచ్చటగా మూడు సార్లు మూడు పార్టీల నుంచి కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిని మూటగట్టుకున్నారు. నాలుగోసారి అధికార వైసిపి నుంచి బరిలో నిలిచి తన రాజకీయ భవిష్యత్‌ను పటిష్టం చేసుకునేందుకు సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం.

చలమలశెట్టి సునీల్ వరుసగా మూడు సార్లు కాకినాడ పార్లమెంట్ బరిలో దిగారు. మూడు ఎన్నికల్లోనూ మూడు పార్టీల తరుపున రంగంలో దిగినా ఆయనకు పరాజయం తప్పలేదు. ఆయన అనుసరించిన తప్పిదాలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టే అవకాశాన్ని చేజార్చుకున్నారని రాజకీయ విశ్లేషకుల భావన. జర్మనీలో పారిశ్రామికవేత్తగా ఉన్న సునీల్ 2009లో రాజకీయ అరంగేట్రం చేశారు. అప్పటి ఎన్నికల్లో తొలిసారిగా ప్రజారాజ్యం తరుపున పోటీ చేశారు. ఆ తర్వాత 2020 ఆగస్టులో జగన్ గూటికి చేరారు. రాజ్యసభ ఛాన్స్ కోసమే ఆయన మళ్ళీ వైసిపి తీర్థం పుచ్చుకున్నారని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే 2014 ఎన్నికల్లో రెండోసారి కూడా ఆయన కాకినాడ ఎంపీగా రంగంలో దిగారు. వరుసగా రెండు ఎన్నికల్లోనూ సునీల్ కు ఓటమి తప్పలేదు. 2014లో మాత్రం అతి స్వల్ప తేడాతో ఓడిపోయారు. అయినా నిరాశ చెందకుండా వైసిపి నేతగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. కొన్ని కారణాల రీత్యా జగన్‌కు ఆయన దూరమయ్యారు. 2019 ఎన్నికల్లో వైసిపిని వీడిని ఆయన టిడిపిలో చేరి ఇదే నియోజకవర్గం నుంచి ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు అయితే ముచ్చటగా మూడు పార్టీలు మారి పోటీ చేసినా ఆయనకు హేట్రిక్ ఓటమి తప్పలేదు. వరుసగా ఎన్నికల ఫలితాలతో చేతులు కాల్చుకున్న సునీల్ మరోసారి వైసిపి నుంచే పోటీ చేయాలని భావిస్తున్నట్లు చర్చ సాగుతోంది. వాస్తవానికి ఎంపీగా పోటీ చేసేందుకు ఇష్టపడడం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కానీ వైసిపి అధిష్టానానికి ఎంపీ అభ్యర్థులు కరువ వ్వడంతో సునీల్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీతను ఇప్పటికే పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఆమె అక్కడ నుంచే అసెంబ్లీ బరిలోకి దిగనున్నారు. టిడిపి, జనసేన పొత్తు కుదరడంతో ఆ పార్టీ ఉమ్మడి అభ్యర్థి బరిలోకి దిగుతారు. జనసేన నుంచి ప్రముఖ వ్యాపారవేత్త సానా సతీష్ బాబు పోటీలో ఉంటారనే ప్రచారం జరుగుతుంది. మరోవైపు టిడిపికి సీటు కేటాయిస్తే ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఎంపీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. టిడిపి-జనసేన అధిష్టానాలు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల ఖరారుపై తీవ్ర కసరత్తులు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కాకినాడ ఎంపీగా పవన్ కళ్యాణ్ పోటీ చేస్తారనే ప్రచారం కూడా జరుగుతుంది. ఒకవేళ ఆయనే గనుక ఉమ్మడి అభ్యర్థిగా పోటీలో ఉంటే వైసిపి ఇదే స్థానం నుంచి ముద్రగడ్డ పద్మనాభంను పోటీలో నిలబెడతారని సమాచారం. పవన్ కళ్యాణ్ కాకుంటే కచ్చితంగా సునీలే వైసిపి ఎంపీ అభ్యర్థి అని ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. వరుసగా మూడు పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్టీల తరుపున పోటీ చేసి ఓడిన ఆయన నాలుగోసారి పాత పార్టీ తరుపున పోటీలో నిలిచి తన రాజకీయ భవిష్యత్‌ను తేల్చుకోనున్నారు. అయితే ఆయన అభ్యర్థిత్వంపై అధికార వైసిపి నిగ్గుతేల్చాల్సివుంది.

11 నుంచి మెగా వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని పి.మల్లవరంలో ఈనెల 11, 12 , 13 తేదీల్లో జిల్లా స్థాయి మెగా బాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ తెలిపారు. పి.మల్లవరం పెద్దపేట గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 13వ తేదీన వాలీబాల్ విజేతలకు బహుమతి ప్రధానం, 14వ తేదీ ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు, అనంతరం మ్యూజికల్ ఆర్కెస్ట్రా నిర్వహించనున్నట్లు తెలిపారు. వాలీబాల్ పోటీల పోస్టర్లను ఎంపీపీ రాయుడు సునీత గంగాధర్ ఆవిష్కరించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువత చెడుదారుల వైపు వెళ్లకుండా పలు రకాల ఆటల పోటీలు నిర్వహిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటుతున్న శివన్నారాయణ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, తాళ్లరేవు సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని, రెడ్డి బాబు, యడ్ల కుటుంబరావు, వెంటపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎంపిపి సునీత, ఎఎంసి ఛైర్మన్ శివన్నారాయణ

విజేతలకు అభినందన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల స్థాయిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులను 4 వ సచివాలయంలో ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులకు టీ షర్ట్ లు, క్యాప్‌లు, క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, కాపుగంటి సౌందర్య లక్ష్మి, సచివాలయం అడ్మిన్ దీపిక పాల్గొన్నారు.


టీ షర్ట్‌లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



మెంఫిస్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి - గండేపల్లి

యుఎస్ఎకు చెరందిన మెంఫిన్ యూనివర్శిటీతో సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ ఒప్పందం 5 సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఉభయ విద్యా సంస్థలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు బదిలీ చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. అలాగే ఆదిత్య ఉపాధ్యాయులు మెంఫిస్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టరేట్ చేసే అవకాశం ఉందని, ఇరు సంస్థలు సంయుక్తంగా పరిశోధనలు చేసేందుకు, పరిశోధనా పత్రాలు ప్రచురించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆదిత్య విద్యార్థులు, ఎంఎస్, పిహెచ్‌డి వంటి ఉన్నత చదువులకు అడ్మిషన్‌లు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మెంఫిస్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సజ్జన్ శివ, ఆదిత్య సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి ఈ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డా. సజ్జన్ శివ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ కెవిఎస్.రామచంద్రమూర్తి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అంగన్‌వాడీలకు ఉపాధ్యాయుల మద్దతు

- పిఆర్‌సి, సిపిఎస్ పేరుతో జగన్ మోసం
- ఐక్యంగా ఉద్యమిద్దామని పిలుపు

ప్రజాశక్తి - యంత్రాంగం

అంగన్‌వాడీల సమ్మె మంగళవారానికి 29వ రోజుకు చేరింది. కాకినాడ కలెక్టరేట్ సమీపంలోని ధర్నా చౌక్ వద్ద 24 గంటల నిరహారదీక్షను కొనసాగించారు. ఉపాధ్యాయులు పాల్గొని అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. ఉమ్మడిగా ప్రభుత్వానికి బుద్దివచ్చేలా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. అలాగే పలు మండలాల్లోనూ రిలే నిరహారదీక్షలు కొనసాగాయి. **కాకినాడ** అంగన్‌వాడీలు గత 29 రోజులుగా చేస్తున్న ఉద్యమానికి ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు. స్థానిక ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న నిరసన శిబిరంలో 24 గంటల రిలే నిరాహార దీక్షల నాలుగోరోజు శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, పెద్దాపురం ప్రాజెక్ట్ కార్యదర్శి దాడి బేబి, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీల పోరాటానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూ తెలంగాణ కంటే అదనంగా వేతనం చెల్లిస్తానని, అంగన్‌వాడీలని జగన్ ఎలాగైతే నమ్మించి మోసం చేశాడో, ఉద్యోగ, ఉపాధ్యాయులను కూడా సిపిఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తానని ఓట్లు వేయించుకుని అధికారంలోకి రాగానే మాట తప్పి మాపై కూడా నిర్బంధాన్ని విధించాడని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డిఎ బకాయిలు రూ.18 వేల కోట్లు ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించారాని విమర్శించారు. జగన్ ప్రభుత్వ నిర్బంధాన్ని అందరం కలిసి ఎదుర్కొందామని, ఐక్య పోరాటాలు నిర్వహిద్దామని అంగన్‌వాడీలకు పిలుపునిచ్చారు. 29వ రోజు శిబిరానికి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నరాల శివ, సామర్లకోట సిఐటియు కార్యదర్శి సురేష్, యు కొత్తపల్లి సిఐటియు కార్యదర్శి సత్యన్నారాయణ, కళ్ళ నాగేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా కన్వీనర్ పిట్టా జానకి రామారావు మద్దతు తెలిపారు. 4వ రోజు 24 గంటల దీక్షలలో ఎస్తేరు రాణి, పి.నాగమణి, ఎ. అమలావాతి, రాష్ట్ర కార్యదర్శి బాలం లక్ష్మీ, ఎస్.కె ఫాతిమా, పి.మహాలక్ష్మి, కె.రజని, పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** స్థానికంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీల సమ్మెకు సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగాన్ని ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు తదితరులు పాల్గొన్నారు **తాళ్ళరేవు** అంగన్‌వాడీలు త్వరలోనే తీపి కబురు వింటారని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న నిరసన శిబిరాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పి.ఆదిలక్ష్మి ఆయనకు వినతిపత్రాన్ని అందించారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పొన్నాడ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్య కర్తలు చేస్తున్న డిమాండ్లు న్యాయబద్ధంగా ఉన్నాయన్నారు. వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, త్వరలోనే సిఎం నోట తీపి కబురు వింటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్పిటిసి దొమ్మేటి సాగర్, రాయుడు గంగాధర్, కాశీ లక్ష్మణస్వామి, మైదు హరిబాబు తదితరులు ఉన్నారు. **కరప** సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 29వ రోజుకు చేరింది. స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన దీక్షలో ప్రాజెక్టు నాయకురాలు పి.వీరవేణి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.వరలక్ష్మి, ఎస్ఎస్.కుమారి, దైవకుమారి, అచ్చారత్నం, కల్పలత, సత్యమాధవి తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీల శిబిరం వద్ద మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి


తాళ్లరేవులో అంగన్‌వాడీల శిబిరం వద్ద మాట్లాడుతున్న ఎంఎల్ఎ పొన్నాడ


కలెక్టరేట్ ఎఒకు వినతిపత్రం అందిస్తున్న 104, 108 ఉద్యోగులు

23 నుంచి 104, 108 ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో చూపు తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పలు ఉద్యో గ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు తీవ్రస్థాయిలో ఉద్యమిస్తున్నాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో సమస్యలపై సమరం సాగిస్తున్నాయి. ఇప్పటికే అంగన్‌వాడీలు, ఎస్ఎస్ఎ ఉద్యోగులు, మున్సిపల్ వర్కర్లు సమ్మె చేస్తుండగా అదే బాటలో 104, 108 సిబ్బంది సమ్మెకు సన్నద్ధమ వుతున్నారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 23 నుంచి ఉమ్మడిగా సమ్మెకు దిగను న్నట్లు ఆయా యూని యన్లు ఇప్పటికే ప్రకటిం చాయి. ఈ మేరకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అధికారులకు సమ్మె నోటీసులు కూడా అందజేశారు.

ఏళ్లు తరబడి 104,108 ఉద్యోగుల సేవలు

అనేక సంవత్సరాలుగా వైద్య, ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న 104, 108 ఉద్యోగులను 2019లో సిఎం జగన్‌తో జరిగిన చర్చల్లో అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్లో చేరుస్తామని హామీ ఇచ్చారు. నాలుగేళ్లుగా ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్నా నేటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వైద్య, ఆరోగ్య శాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకాల్లో గతంలో 108 ఉద్యోగులకు వెయిటేజిని కూడా ఇచ్చారు. కానీ వైసిపి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖలో డిఎంఇలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకాలు చేపడుతున్నారు. అయితే ఎలాంటి పోస్టుల నోటిఫికేషన్లో ఉన్న విద్యా అర్హతలు లేని కారణంగా పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో వాటిని సవరించి 108లో ఇఎంటీలుగా పనిచేస్తున్న వారి సర్వీసున పరిగణలోకి తీసుకుని అవ కాశం కల్పించాలని కోరుతున్నా పట్టించు కోవడం లేదు. ఈ తరుణంలోనే విధిలేని పరిస్థితుల్లో సమ్మెకు సిద్ధ పడుతున్నారు. ఈ నెల 22 తేదీలోపు సమస్య లను పరిష్కరించకపోతే 23 నుంచే విధులను బహిష్కరించి సమ్మెకు దిగనున్నట్లు సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. క్షతగాత్రుల అత్యవసర పరిస్థితులను, ఉద్యోగులు అందిస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకుని సమస్యలపై చర్చించి పరిష్కరించాలని కోరుతున్నారు.

పిహెచ్‌సిల ద్వారా నిర్వహించాలి



104 సేవ లను ప్రభుత్వమే పిహె చ్‌సిల ద్వారా నిర్వహించాలి. డిఎస్‌సి ఆర్ఆర్ ప్రకారం నియమించబడి సుదీర్ఘ కాలంగా సేవలం దిస్తున్న వారిని వైద్య, ఆరోగ్య, వివిధ శాఖల్లో కాంట్రాక్ట్ డ్రైవర్లుగా నియమించాలి. ఉద్యో గులను ఆప్కాస్‌లో చేర్చాలి. డిఇఒ, డ్రైవర్లకు ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజ్‌ను ఇచ్చి ప్రాధాన్యతను కల్పించాలి. గతంలో మాదిరిగా యజమాని వాటా పిఎఫ్‌ను యాజమా న్యం కట్టేలా చర్యలు తీసు కోవాలి. వాహనాలకు ఫిటెనెస్ ఇన్సూరెన్స్‌ను వెంటనే చేయించాలి.

-ఎం.త్రిమూర్తులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎపి 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్

దశల వారీ ఆందోళనలకు సిద్ధం



మా సమ స్యలను పరిష్కరించని కారణంగా 104, 108 ఉద్యోగులు ఉమ్మడిగా తప్పనిసరి పరిస్థితుల నడుమ సమ్మెకు సిద్ధ పడుతున్నాం. ఈనెల 9న జిల్లా కలెక్టర్, ఆరోగ్యశ్రీ కన్వీనర్, డియంఅండ్ హెచ్ఓ, అరబిందో యాజమాన్యానికి నోటీసులు ఇచ్చాము. 11న జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో వినతిపత్రం ఇస్తాం. 14న ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు సామూహిక వినతిపత్రాలు అందజేస్తాం. 16న ముఖ్యమంత్రికి ఈ మెయిల్ ద్వారా వినతులు పంపి, 21 న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తాం. 22 న "స్పందన"లో సమస్యను తెలిపి అప్పటికీ స్పందించకపోతే 23 నుంచి సమ్మెకు దిగుతాం.

-కె.శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు, ఎపి 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్

ఆప్కాస్‌లో చేర్చాలి



108 అంబులెన్స్‌లో పనిచేస్తున్న ఇఎంటి, పైలెట్‌లు అందర్నీ ఆప్కా స్‌లో చేర్చాలి. 108 లోని ఇఎంటిలను కాంట్రాక్ట్ పద్ధ తిపై (సీనియార్టీ, అర్హత, రోస్టర్ పద్ధతిలో) నియమిస్తూ ప్రాధాన్యత కల్పించాలి. పైలట్లకు ఆర్‌టిసి, ప్రభుత్వ ఏ ఇతర శాఖల్లోనైనా కాంట్రాక్ట్ డ్రైవర్ పోస్టుల్లో నియ మించాలి. తల్లీ, బిడ్డా ఎక్స్‌ప్రెస్‌లోని ఉద్యోగులు అందర్నీ ఆప్కాస్‌లో చేర్చాలి. జిఒ ప్రకారం వేతనాలు ఇవ్వాలి.

- పెంకే సత్య దుర్గారమణ, జిల్లా అధ్యక్షుడు ఎపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్

మోకాళ్లపై మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధి సమ్మెను ప్రారంభించిన మున్సిపల్ కార్మికుల ఆందోళనలు మంగళవారానికి 15వ రోజుకు చేరుకున్నాయి. ఇప్పటికే ప్రభుత్వానికి కనువిప్పు కల్గించేలా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం పలు మున్సిపాలిటీలు, నగర పంచాయితీల్లో మోకాళ్లపై నిల్చుని తమ నిరసనను వ్యక్తం చేశారు. **సామర్లకోట రూరల్** స్థానిక మున్సిపాలిటీ వద్ద నిర్వహిస్తున్న నిరసన శిబిరంలో మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. తాము గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, ఇచ్చిన హామీలను అమలు చేయాలనే కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వం తక్షణమే తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎలిసెట్టి రామదాసు, మున్సిపల్ యూనియన్ నాయకులు బోచ్చా శ్రీను, కసింకోట ఆనందరావు, గూడుపు దాలమ్మ, మల్లవరపు శకుంతల, గూడుపు అనిత, బంగారు కొండ, తదితరులు నాయకత్వం వహించారు. **పెద్దాపురం** స్థానిక మున్సిపల్ సెంటర్లో మున్సిపల్ కార్మికుల నిరసన శిబిరం వద్ద వంటావార్పు కార్యాక్రమాన్ని చేపట్టారు. రోడ్లపైనే భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరపరపు శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వర్రె గిరిబాబు, శివకోటి అప్పారావు, సింగంపల్లి సింహాచలం, ద్రౌపతి శ్రీను, వేలాపు శివ, భవాని, ముత్యాల సత్యనారాయణ, వర్రె కుమారి, తదితరులు నాయకత్వం వహించారు. **పిఠాపురం** గొల్లప్రోలులో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా కార్మికులు నడుముకు చెట్ల కొమ్మలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. పరిసరాల పరిశుభ్రత కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని అన్నారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నందీశ్వరరావు, శానిటేషన్ వర్కర్స్ నాయకులు నీలాపు యేసమ్మ, సిహెచ్‌వి.రమణ, బి.సత్యవతి, రామారావు, పోలమ్మ, బి.సురేష్, ఎ.రాజు, సింహాచలం, బి వెంకటేష్, రాములమ్మ పాల్గొన్నారు.


సామర్లకోటలో మోకాళ్లపై నిరసన వ్యక్తంచేస్తున్న కార్మికులు


పిఠాపురంలో నడుముకు చెట్ల కొమ్మలు కట్టుకుని నిరసన

నేరాలు ఘోరాలు

ఏసిబి వలల రావులపాలెం ఎస్ఐ, రైటర్

ప్రజాశక్తి - రావులపాలెం

రావులపాలెం పోలీస్ స్టేషన్‌పై రాజమహేంద్రవరం రేంజ్ ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.25 వేల లంచం తీసుకుంటుండగా ఎస్ఐ వెంకటరమణ, రైటర్ సత్యప్రసాదులను మంగళవారం అరెస్టు చేశారు. డిఎస్‌పి కె.రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఏసిబి 14400 కాల్ సెంటర్‌కు అందిన అధికారులకు వచ్చిన ఫిర్యాదులతో ఏసిబి అధికారులు ఈ దాడులు చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన సత్తి విజయ రామకృష్ణారెడ్డి జియో ఫైబర్ డిస్ట్రిబ్యూటర్‌కు చెందిన ఫైబర్ నెట్ కేబుల్ వలన బ్యాంక్ ఉద్యోగి చనిపోయారు. దానిమీద ఎఫ్ఐఆర్‌లో తప్పుడు శిక్షలు పడే సెక్షన్ 304-ఎ సెక్షన్ బెయిల్ ఇప్పించుటకు రూ. 1 లక్ష లంచంగా డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం బాధితునికి ఇష్టం లేకపోవడంతో ఏసిబి అధికారులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న ఏసిబి అధికారులు దాడులు చేశారు. రావులపాలెం ఎస్ఐ ఆదేశాల మేరకు రైటర్ సత్య ప్రసాద్ రూ. 25వేలు బాధితుని వద్ద నుంచి లంచంగా తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

సారా కేసులో మహిళ అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో 20 లీటర్ల నాటు సారా కలిగి ఉన్న మహిళను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ డి.సుధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెరుకుమిల్లి గ్రామంలో కంది బోయిన ధనలక్ష్మి 20 లీటర్ల నాటు సారాయితో అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించామన్నారు.

సారా బట్టీపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వెదుళ్లకుంటలో సారా బట్టీలపై దాడులు నిర్వహించామని ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. ఉంగ్రాలవరపు చిన్న లక్ష్మయ్య వద్ద 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. 30 లీటర్ల సారాను సీజ్ చేశామని తెలిపారు. అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్ విధించారన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో బందపురం గ్రామానికి చెందిన బల్ల రామకృష్ణ (45) పోలవరం కుడికాలువలో పడి మతి చెందాడు. బందపురం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అదేవిధంగా యర్నగూడెం నుండి త్యాజంపూడి కొబ్బరి ఆకుల లోడుతో వెళుతున్న ట్రాక్టర్‌పై నుండి కలవలపల్లి గ్రామానికి చెందిన కోడి సందీప్ (19) ట్రాక్టర్‌పై నుండి కిందపడటంతో మతి చెందాడు. ట్రైనీ డిఎస్ఐ, దేవరపల్లి ఇన్‌ఛార్జ్ ఎస్‌హెచ్‌ఓ భానోదయ కేసు నమోదు చేశారు. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో ప్రయివేట్ లైన్‌మేన్ మృతి

ప్రజాశక్తి -మామిడికుదురు

విద్యుత్ షాక్‌తో ప్రయివేటు లైన్‌మన్ మంగళవారం మృతిచెందాడు. వివరాలు ఇవి..పాశర్లపూడి బాడవ లో 216జాతీయ రహదారి ఆధునీకరణ లో భాగంగా మంగళవారం అదే గ్రామానికి చెందిన ప్రయివేటు లైన్‌మెన్ వేగి వెంకటేశ్వరావు వైర్లు మరమ్మతులు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో హైటెన్షన్ వైర్లు తగిలి షాకకు గురై కింద పడి మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఈ సంఘటన చోటు చేసుకుందని స్థానికులు వాపోతున్నారు. నగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కట్టమూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ కెపి.స్వామి తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అలాగే వివిధ సారా కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న 4గురు ముద్దాయిలను అరెస్టు చేసి పెద్దాపురం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో రిమాండ్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

విధి నిర్వహణలో బందోబస్తు వెళ్లిన పోలీసు సిబ్బందిపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తులకు కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టు రిమాండ్ విధించింది. మండలం లొల్ల గ్రామ పంచాయతీకి చెందిన వెంకయ్యమ్మ పేటలో పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మించిందని పనులు చేపట్టడంతో విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి సాయిరాం రెడ్డి పనులు నిలుపుదల చేయాలని సంబంధిత వ్యక్తులకు నోటీసు ఇచ్చారు. కానీ వారు మీ పట్టించుకోకుండా యథావిధిగా పనులు చేయడంతో పంచాయితీ కార్యదర్శి మరియు సిబ్బంది, పోలీసు సిబ్బందిని తీసుకొని వెళ్లారు. పంచాయతీ కార్యదర్శి సాయి రాం రెడ్డి షెడ్డు తొలగిస్తామని చెప్పగా కల్లూరి మణి కంఠ బావమరిది పెన్మెంటి సాయికృష్ణ లు పోలీస్ సిబ్బందిపై హత్యా ప్రయత్నానికి పాల్పడ్డారు. దీనిపై కానిస్టేబుల్ కెవిఎ. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు ఇద్దరిని అరెస్టు చేసి నిందితులను కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఎం.భాస్కర్‌రావు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని కొత్తూరు-వెదురుమూడి రోడ్ స్కూటీని, లారీ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం పెదపాలెం మండలం ఉలుబంకకు చెందిన ఈతకోట శ్రీనివాసరావు(45) తన యొక్క ఎలక్ట్రికల్ స్కూటీ పై వెదురుమూడి నుంచి కొత్తూరు సెంటర్ వైపు వస్తుండగా ఈ క్రమంలో పెదపల్ల గ్రామపరిధిలోని కోళ్ల ఫారం దగ్గరకు రాగానే వెనుక నుంచి లారీ అతి వేగంగా వచ్చి ముందు వెళ్తున్న శ్రీనివాసరావు మోటార్ సైకిల్ ని ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మతి చెందాడు. దీనిపై ఆలమూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మండలాన్ని అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సత్తిబాబు

మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులతోపాటు అధికారులు కృషి చేయాలని ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు అన్నారు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పాలకమండలి సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 20 శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉండగా, కేవలం 14 శాఖలు మాత్రమే హాజరుకావడం సరికాదన్నారు. గ్రేడ్ 5 పంచాయతీ సెక్రటరీలు సమావేశాలకు హాజరు కాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి అధికారులు రాక పోవడం విచారకరమని అన్నారు. హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపిడిఒను ఆదేశించారు. ఇలాగైతే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. అలాంటి అధికారులు తన మండలంలో ఉండాల్సిన అవసరం లేదన్నారు. రాబోయే సమావేశానికి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సభ్యులకు సూచించారు. ఎంపిడిఒ డి.శ్రీలత మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని బుధవారం నుంచి జయప్రదం చేయాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పలు శాఖలకు చెందిన అధికారులు డి.మౌనిక, జి.పద్మరూప, శివరామ కృష్ణయ్య, పి.పల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై ప్రభుత్వం స్పందించాలి

ప్రజాశక్తి - కాకినాడ



ధర్నా చేస్తున్న క్లాప్ వాహన డ్రైవర్లు

రాష్ట్ర వ్యాప్తంగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) వాహన డ్రైవర్స్ వేతనాలు పెంపుదలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు డిమాండ్ చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద మంగళవారం క్లాప్ వాహన డ్రైవర్స్ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ మున్సిపల్ సమ్మె చర్చల సందర్భంగా క్లాప్ వాహన డ్రైవర్స్ వేతనాలపై సంక్రాంతి తరువాత కాంట్రాక్టర్లతో మాట్లాడ తామని చెప్పడం సమంజసంగా లేదన్నారు. వారాంతపు సెలవులుగాని, క్యాజువల్ లీవులు గాని, పిఎఫ్, ఇఎస్ఐ సక్రమమైన చెల్లింపులు గానీ లేకుండా క్లాప్ డ్రైవర్స్ సేవలు అందిస్తున్నారని ప్రభుత్వం, మున్సిపల్ ఉన్నతాధికారులు గమనించాలన్నారు. క్లాప్ వాహన డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు ఎస్. సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ధరలు విపరీతంగా పెరిగాయని, తమకు ఇచ్చే జీతం ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇస్మాయిల్, భద్ర, వీరబాబు, సతీష్, సింహాచలం, కృష్ణమూర్తి, ప్రసాద్, రాజు, అరుణ్ కుమార్, పాల్గొన్నారు.

ఓపిఎస్ కోరుతూ రైల్వే ఉద్యోగుల రిలే దీక్ష

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్



దీక్ష చేస్తున్న రైల్వే ఉద్యోగులు

రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈనెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సామర్లకోట రైల్వే స్టేషన్ పరిధిలోని సంఘ్ నాయకులు స్థానిక స్టేషన్ ఆవరణలో రిలే దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ. 2004 జనవరి 1 నుంచి కొత్త పెన్షన్ విధానం అమలులోకి రాగా అప్పటి నుంచి తాము దశల వారీ ఆందోళనలు చేపడుతున్నట్టు చెప్పారు. దానిలో భాగంగానే ప్రస్తుతం నాలుగు రోజుల నిరసన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. యూనియన్ నాయకులు టి.ఈశ్వరరావు, రామకృష్ణ, త్రినాథరావు, ప్రసాద్ రెడ్డి దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, రైల్వే ఎస్‌సి, ఎస్‌టి సంఘం నాయకులు నాయక్, దొరబాబు, రిటైర్ ఎంప్లాయీస్ నాయకులు కెవి.రావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఘనంగా 'సామాజిక సమతా సంకల్పం'

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్, పెద్దాపురం

స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో సామాజిక సమతా సంకల్పం అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, వ్యాసరచనపోటీలు, అంబేద్కర్ బయోగ్రఫీపై క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిఎస్.లక్ష్మి, పి.బ్రహ్మానందం పాల్గొన్నారు. పెద్దాపురం మండలం వడ్లమూరు పంచాయితీలో సామాజిక సమతా సంకల్ప ప్రతిజ్ఞ నిర్వహించారు. వైసిపి రాష్ట్ర నాయకుడు కంటే వీరరాఘవరావు, వైస్ ప్రెసిడెంట్ చల్లా రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి కళ పాల్గొన్నారు.

పెన్షనర్లకు అండగా వైసిపి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రతీ పింఛన్‌దారునికి వైసిపి అండగా ఉంటుందని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. మండల పరిషత్ ఆవరణలో ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో కొడుకులు కల్పించలేని ఆర్థిక భరోసా సిఎం జగన్ కల్పిస్తున్నారని అన్నారు.అనంతరం పింఛన్లను లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అనుపమ, జడ్‌పిటిసి దొమ్మేటి శామ్యూల్ సాగర్, ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జడ్‌పి మాజీ ఛైర్మన్ దున్న జనార్దన్ రావు, వైసిపి నాయకులు కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్, ధూళిపూడి నాగేంద్రప్రసాద్, సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన యనమల

ప్రజాశక్తి - రౌతులపూడి

మండల కేంద్రమైన రౌతులపూడిలో మాజీ సర్పంచ్, కాకినాడ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పైల సాంబశివరావు నిర్మించిన శ్రీ భవాని కన్వెన్షన్ హాల్‌ను మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప. చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం ప్రారంభించారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ నెల 10న తునిలో జరుగుతున్న రా కదిలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ, ఎంపిపి గంటిమళ్ల రాజ్యలక్ష్మి, మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, మాజీ ఎంపిపి ఇటముశెట్టి భాస్కర్ బాబు, బద్ది రామారావు, తదితరులు పాల్గొన్నారు.

12న సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - కరప

ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను ఈనెల 12న ప్రజా సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎపిఒ రమణ కుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2023-24 సంబంధించిన పనులకు సోషల్ ఆడిట్ జరుగుతుందని, సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పూర్తి సమాచారంతో హాజరుకావాలని తెలిపారు. హజరుకావాలని కోరారు.

రోడ్ ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని తాళ్లూరు గ్రామంలో జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌ను కారు ఢీకొట్టడంతో ముగ్గురు గాయాలపాలయ్యారు. సమాచారం తెలుసుకున్న హైవే పెట్రోల్ పోలీస్ సతీష్ సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను జగ్గంపేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఉప్పలపాడుకు చెందిన నూకతట్టు బుల్లయ్య, ఎనకోటి నాగలక్ష్మి, నూకలపాటి దుర్గ మోటార్ సైకిల్‌పై రోడ్డు దాటే సమయంలో రాజమహేంద్రవరం వైపు నుంచి జగ్గంపేట వైపు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ముగ్గురు గాయాలపాలయ్యారు. ప్రమాదానికి కారణమైన కారులోనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

నాటక పరిషత్ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 24 నుంచి 26 వ తేదీ వరకు 3 రోజులపాటు పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి(దివిలి)లో జరిగే నాటిక పోటీల కరపత్రాన్ని పెద్దాపురం డిఎస్‌పి కె.లతా కుమారి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ నాటకరంగ అభివృద్ధికి కృషి చేస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. స్నేహ ఆర్ట్స్ నాటక పరిషత్ అధ్యక్షులు గొందేసి రాజా మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నాటిక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ ఆర్ట్స్ సభ్యులు కేదారి నాగు, మంతెన సత్తిబాబు, నూకలమంతి నానాజీ, మాగాపు నాగు, డి.క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ముగిసిన శ్రీప్రకాష్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - కోటనందూరు



ఎన్‌సిసి విద్యార్థులచే గౌరవ వందనం

శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల 47వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా అతిథులందరూ విద్యార్థులు ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి సంబరాలను తిలకించారు. అతిథులు శాంతి కపోతాలను ఎగురవేసి, జాతీయ జెండాకు, శ్రీ ప్రకాష్ జెండాలకు వందన సమర్పణ చేశారు. సుమారు 300 మంది ఎన్‌సిసి విద్యార్థులచే నిర్వహించిన గౌరవ వందనాన్ని ఎపి ప్రభుత్వ మాజీ ప్రత్యేక కార్యదర్శి కె.లక్ష్మీ నారాయణ స్వీకరించారు. ఈ సందర్భంగా బిఎస్‌సిపిఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) మాజీ ఛైర్మన్ బొల్లినేని కృష్ణయ్య, బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కూరపాటి కృష్ణయ్య కె..లక్ష్మీ నారాయణ, సెకోబెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ కొడాలి కేశవరావు, అడ్వాన్స్ మైనింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి నాదెళ్ల వెంకటసుబ్బారావు, ప్రతాప్ ఇండస్ట్రీస్ ఎండి వైవిఎస్.చలపతిరావు మాట్లాడారు. విద్యా సంస్థల అధినేత సిహెచ్‌వికె.నరసింహారావు, శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటి ప్రెసిడెంట్ కంటిపూడి నరేంద్రబాబు, సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్‌ప్రకాష్ జ్ఞాపికలను అందచేశారు. విద్యార్థులు ప్రదర్శించిన యోగా, పిరమిడ్స్. జుంబా డాన్స్ ఎంతో ఆకట్టుకున్నాయి.

ఎక్కడి చెత్త అక్కడే..!

- కంపు కొడుతున్న వీధులు..
- పజలకు తప్పని దోమల బెడద

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగడంతో పట్టణంలో ఎక్కడ చెత్త అక్కడే అన్నట్లుగా పరిస్థితి మారింది. మున్సిపాలిటీలో గత ఎనిమిది రోజులుగా చెత్త తొలగించే ప్రయత్నాలు చేయకపోవడంతో వీధులన్నీ కంపు కొడుతున్నాయి. పర్మినెంట్ పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ వారి సేవలు ప్రధాన రహదారుల వరకే పరిమితం అవుతున్నాయి.



పేరుకుపోయిన చెత్తను స్థానికులే దహనం చేస్తున్న వైనం

అయితే మిగిలిన వీధులు, సందుల్లో ఎలాంటి పారిశుధ్య చర్యలు జరగడం లేదు. అలాగే ఇంటింటికి వచ్చే చెత్త సేకరణ సిబ్బంది సైతం, చెత్త సేకరణకు రాకపోవడంతో ఇళ్లలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లు తోందని ప్రజలు వాపోతున్నారు. పూర్తి స్థాయి సిబ్బంది కేవలం ప్రధాన రహదారుల పైన, అధికారులు, ప్రజా ప్రతినిధుల ఇళ్ల వద్ద మాత్రమే దృష్టి పెడుతూ వీధులను విస్మరిస్తుండటంతో ప్రజలంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

కాంట్రాక్టు కార్మికులే కీలకం

గ్రామాల్లో అయినా పట్టణాల్లో అయినా కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులే పారిశుధ్య కార్యక్రమాల్లో కీలకంగా కనిపిస్తున్నారు. ఇంటింటా తిరిగి చెత్తను సేకరించడం, సేకరించిన చెత్తను పిన్ పాయింట్లు తరలించడంలోనూ వీరే ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వీరందరూ సమ్మెలోకి వెళ్లడంతో మొత్తం పారిశుధ్య పనులు పడకేశాయి. సమ్మె ఆందోళనలు ప్రారంభమై వారం గడిచినా వీధుల్లోకి ఒక్క పర్మినెంట్ కార్మికులు వచ్చిన జాడ కనిపించడం లేదు. దానితో ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోవడంతో ఆ చెత్త ఉన్న ప్రాంతాలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. శాశ్వత కార్మికులతో పారిశుధ్య విధులు నిర్వహించే విషయంలో అధికారులు విఫలమవుతున్నారు. సచివాలయ పారిశుధ్య సెక్రెటరీలు సైతం పారిశుధ్య చర్యలపై పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వారికి ఇష్టం ఉన్న వారి ప్రాంతాల్లో మాత్రమే పారిశుధ్య చర్యలకు సిబ్బందిని పంపిస్తున్నారనే ఆరోపణలు ఎదురవుతున్నాయి. సిబ్బంది సమ్మె కారణంగా పెరిగిపోతున్న చెత్తలో పశువులు, వరాహాలు చేరి రోడ్లను చిద్రం చేస్తున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజలంతా రోగాల భారిన పడి ప్రమాద మున్నందున అధికారులు తక్షణం స్పందించి పారిశుధ్య కార్మికుల సమ్మెను విరమించే విధంగా చర్యలు చేపట్టాలని, లేదంటే ఉన్న సిబ్బందితో ప్రణాళికలు రూపొందించింది పట్టణంలో, వీదుల్లో చెత్త సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో పేరుకపోయిన చెత్త

విజేతలకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురులో జగనన్న సంక్రాంతి సంబరాల్లో నిర్వహించి పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. గురజనాపల్లి, నడకుదురు తదితర గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు అధికారులు ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, జడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి శ్రీలక్ష్మి పాల్గొని విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగల లలిత కుమారి, బొమ్మిడి సతీష్, పైలా గోవిందు, కార్యదర్శి నాగేంద్ర కుమార్, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనకు నాంది జగన్ పాదయాత్ర

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

రాష్ట్రంలో సుపరిపాలనకు జగన్ చేపట్టిన పాదయాత్ర నాంది పలికిందని వైసిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ తోట నరసింహం అన్నారు. స్థానికంగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసిపి నాయకుడు ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న నవరత్నాలు జగన్ చేపట్టిన పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకోవడం ద్వారా ఉద్భవించిందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నవరత్నాల పథకాలను అమలు చేసేందుకు దృష్టి పెట్టారన్నారు. అందుకే ఆయన పేదల సిఎంగా గుర్తింపును పొందారని తెలిపారు. 2024లో మరొకసారి జగన్‌కు మద్దతు ఇచ్చి, జగ్గంపేటలో వైసిపి నుంచి తనను ఎంఎల్ఎగా గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా జగ్గంపేటను తీర్చిదిద్దు తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అత్తులూరు సాయిబాబు, గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, పెద్దాడ రాజబాబు, కీలపర్తి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ వరుపుల పరామర్శ

ప్రజాశక్తి - రౌతులపూడి

వైసిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వరుపుల సుబ్బారావు మంగళవారం మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన సోమరౌతు దొరను పరామర్శించారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురయ్యారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న వరుపుల ఆయన గృహానికి వెళ్లి ఆయన ఆరోగ్యానికి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి. అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యుడు వాసిరెడ్డి జమీలు, మాజీ జడ్‌పిటిసి చెన్నె సత్తిబాబు, పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు



భోగిమంటను వెలిగిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - కాజులూరు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కాజులూరు కోటి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాళ్ల కృష్ణారావు, మండల వైసిపి అధ్యక్షులు గుబ్బల యేసురాజు, జనసేన నాయకులు చిక్కాల దొరబాబు, బుంగా రాజు మాట్లాడుతూ కనుమరుగుతున్న సంస్కృతి, సంప్రదాయాలను కోటి పాఠశాలలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంక్రాంతి అంటే సంస్కృతి సంప్రదాయాలకు ఆనవాలం అని అన్నారు. ప్రతీ ఏటా సంక్రాంతి పండుగను ఇంతటి ఘనంగా నిర్వహిస్తున్న యాజమాన్యం అభినందనీయులని అన్నారు. రంగవల్లుల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేసి భోగిమంట వెలిగించి సంక్రాంతి పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాదా కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ దండంగి చిన్నారావు, దేగల వెంకట సతీష్, దూడల శంకర్నారాయణ, యాళ్ళ సత్తిబాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

వికసిత్ భారత్ -2047పై ఉపన్యాస పోటీలు

ప్రజాశక్తి - యానాం

నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో వికసిత్ భారత్ -2047 పై ఉపన్యాస పోటీలు మంగళవారం నిర్వహించినట్లు జిల్లా యువజన అధికారి తిరిగి గోపి తెలిపారు. భారతదేశం స్వాతంత్రం పొంది 2047 నాటికి 100 వ సంవత్సరానికి చేరుతుందని అప్పటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా యువతకు ఉపన్యాస పోటీలు నిర్వహించామన్నారు. 40 మంది ఈ పోటీలో పాల్గొనగా గొల్లపల్లి కుమార్ రాజా, మాగాపు దీపిక, నివేత అంగు స్వామి లు విజేతలుగా నిలిచారన్నారు. వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు.

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - యానాం

యానాం సామాన్య ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 42 మంది సిబ్బందికి న్యాయం జరగాలంటే తప్పనిసరిగా అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పలు రాజకీయ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. 44 నెలల జీతాలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన ఆందోళన మంగళవారానికి 7వ రోజుకు చేరింది. ఈ శిబిరాన్ని తెలుగు జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్థాని దినేష్, మల్లాడి సత్తిబాబు, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ బాయ్, గోపి సురేష్, డిఎంకె నాయకులు పోశియ్య, అనితా వెంకటేశ్వరమ్మ, లంకే జాన్, తదితరులు సంఘీభావం తెలిపారు. తక్షణమే అఖిలపక్షం నిర్వహించి రాజకీయాలకు అతీతంగా బాధితులకు అండగా నిలవాలని కోరారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఒ.పి. నెం. 8/2022

పిటీషనర్:
నయనాల ఫిరోజ్ వెంకట నారాయణ, తండ్రి: లేటు కృష్ణమాచార్యులు, హిందూ, పురుషుడు, వయస్సు 34 సం॥లు, ఉద్యోగి, మార్కొండపాడు, చాగల్లు మండలం.

రెస్పాండెంట్:
నయనాల వనజ కృష్ణవేణి, భర్త: నయనాల ఫిరోజ్ వెంకట నారాయణ, తండ్రి: పోలుకొండ వామనాచారి, హిందూ, స్త్రీ, వయస్సు 30 సం॥లు, బాబానగర్, ఈతకోట, కొత్తపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

నోటీసు

పై నెంబరు డైవర్స్ ఒపిలో రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున మీరు **ది. 02-02-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియ పరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 02-02-2024

హెచ్.నాగార్జున దాస్, అడ్వకేట్
కొవ్వూరు, సెల్: 9441390579

ప్రకటన

కాకినాడ జిల్లా, పిఠాపురం గ్రామకాపురస్తులు సబ్బవరపు అప్పారావు గారి కుమారుడు సబ్బవరపు సతీష్ గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు ఆస్తి గండేపల్లి దుర్గ గారి వద్ద ది.20-9-2023 తేదీన దస్తావేజు నెం.8830/2023 రీత్య కొనుగోలు చేసియున్నారు. కాగా సదరు షెడ్యూలు దాఖల ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు అనగా ది.7-5-1994 తేదీ గల దస్తావేజు 1140/1994గా గల క్రయ దస్తావేజు పోయినది అని మరియు ఎంత వెతికినను దొరకలేదు అని చెబుతూ ఇందు విషయమై పిఠాపురం పోలీసువారికి కంప్లయింట్ చేయగా సదరు పోలీసు వారు దొరకలేదని ది.4-9-2023 తేదీన నాన్ ట్రేస్‌బుల్ సర్టిఫికెట్ ఇచ్చియున్నారు.

కావున నా క్లయింట్ కాకినాడ SBI, R.A.C.P.C (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) రాస్‌మెక్ వారి వద్ద హౌసింగ్ లోను నిమిత్తం అప్లికేషన్ పెట్టియున్నారు. సదరు విషయమై ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని, క్లయిములు గాని ఉన్నయెడల ఈ ప్రకటన ప్రచురించిన వారం రోజులలో ఈ క్రింది అడ్రస్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయవలెను.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం సబు డిస్ట్రిక్ట్, పిఠాపురం మండలం, పిఠాపురం మున్సిపాలిటీలోని పిఠాపురం పట్టణం తాలూకు సర్వే నెం.245రు, సీతయ్య గారి తోట ఏరియా, గ్యాస్ కంపెనీ గొడౌన్ వద్ద, వార్డు నెం.5రు, పాత డోరు నెం.5-2-27రు, ప్రస్తుత అసిస్మెంట్ నెం.1063005841రు దాఖలా డోరు నెం. 5-2-27రు గల మా తాలూకు మీకు విక్రయించుటకు అంగీకరించిన చ॥గ॥ 237.2 లు = 196.876 చ॥మీ॥లు చుట్టూ ప్రహారీలతో గల ఖాళీ నివేశన స్థలములకు కొలతలు, హద్దులు వివరం.

తూర్పు: అ॥ 65-9 అం॥లు: దాశెట్టి సత్యనారాయణ గారి గోడ; **దక్షిణం:** అ. 31-3 అం॥లు: ముప్పిడి వెంకటరెడ్డి గారి గోడ కొంత, దాశెట్టి సూర్యకాంతం గారి స్థలము కొంత; **పడమర:** అ॥ 65-9 అం॥లు: కడలి వీరాచార్యులు గారి స్థలము కొంత, దాశెట్టి సూర్యకాంతం గారి స్థలము కొంత; **ఉత్తరం:** అ॥ 33-8 అం॥లు: మున్సిపల్ రోడ్డు.

K.V.S.V.Lakshmaji Rao (Venu), B.Sc., B.L., Advocate
6-1-9/1, Dusarlapudivari Street,Suryaraopeta, Kakinada-1,
venuadvocatekkd@gmail.com, Cell: 98662 11196.

లింకు దస్తావేజు పోయినవి

నా రిజిష్టర్డు లింకు దస్తావేజు నెం. 742/1998, తేది. 27-05-1998 SRO, కడియంలో రిజిష్టర్డు అయిన ఖాళీ నివేశన స్థలం 91 చ॥గ॥ సమీప డోర్ నెం. 10-235, R.S. No. 78, బ్లాక్ నెం. 10, ధవళేశ్వరం గ్రామం, రాజమండ్రి రూరల్‌కు చెందినది. నా మోటార్ సైకిల్‌కు సదరు దస్తావేజును కవరుతో సహా తగిలించుకుని దివి. 15-12-2023 సం॥ము తేదీన ఉదయం సుమారు 12 గంటలకు కలరు జిరాక్స్ నిమిత్తం ధవళేశ్వరం సెంటర్‌కు వెళ్ళగా మార్గ మధ్యమంలో పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో నాకు వెంటనే తెలియజేయండి.

**కర్రి సాయిబాబా, డోర్ నెం. 6-131,
కొత్తపేట, ధవళేశ్వరం,
సెల్: 9912970050**

PASSPORT LOST

I wad having the **Original Passport bearing No: H 1863692** issued by the Passport Authority at Visakhapatnam, **on 28-11-2008.** It is valid upto **27-11-2018. On 02-12-2023, at about 11.00 A.M.** while I was going to take the Xerox copy of my Original Passport bearing No: **H 1863692** by putting the same in my Pant back pocket, when I reached the Xerox Centre, **Devi Chowk,** Rajamahendravaram, I found missing the same during my transit. Inspite of my best efforts, I could not traced out the said original Passport. If anybody tracedout the said Passport, please handover the same within TWO days to me.

**SOMU SATISH
S/o. Somu Satyanarayana
Dr.No. 2-223, Sivalayam Street,
Katheru, Rajamahendravaram Rural
East Godavari District, Cell: 99857 47573**

LINK DOCUMENTS LOST

On 02-11-2023, at about 11.00 A.M, while I was going to take the colour Xerox of the **Regd. Link Documents No.s (i) 215 of 2001, dated 12-02-2001, registered at SRO, Kadiyam, and also (ii) 2263 of 2001, dated 22-11-2001,** registered at SRO, Kadiyam relating to 200 Sq.yards (150 Sq.yards in Plot No. 79 towards Northern side and 50 sq.yards in Plot No. 80, towards Southern side) in R.S. No. 73, near D.No. 1-166, Opp: to **APSEB, Bommuru, Rajamahendravaram Rural,** by putting the same in a Plastic cover, when I reached Bommuru Centre, I found missing the said original Regd. Link documents from my Motor cycle along with the Plastic cover.

Inspite of my best efforts, I court not tracedout. If anybody found the said documents, please return the same to me within **THREE** days from the date of the Paper publication. After that, the claims, disputes etc., will not bind on me.

**RALI RAMAKRISHNA
S/o. Rali Sattiraju, Dr.No.102-2-405
Muralikonda, Bommuru Village
Rajamahendravaram Rural
Cell: 7382369278**

CHANGE OF NAME

WE **SHAIK KHAJA AND SHAIK SHAMA** PARENTS OF MINOR CHILD THE UNDER SIGNED **SHAIK SAMEENA KOUSAR** (NEW NAME) R/O. D.NO. 5-7-49, GOLLA GUDEM, MARUTHI NAGAR, AMALAPURAM, DR. B.R. AMBEDKAR KONASEEMA DISTRICT, A.P. INDIA WE HAVE CHANGED OUR MINOR CHILD NAME FROM **SHAIK SHAMINA KOUSAR** (OLD) NAME TO **SHAIK SAMEENA KOUSAR** (NEW NAME). HENCE BE CALLED AS **SHAIK SAMEENA KOUSAR.** THIS IS FOR KIND INFORMATION To ALL CONCERNED.

డాక్యుమెంట్స్ పోయినవి

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, ఎన్.టి.రాజాపురం శివారు రామయ్యపాలెం గ్రామ కాపురస్తులు గొల్లవిల్లి వనుములు కుమారుడు చిన్న అప్పారావుకు చెందిన డాక్యుమెంట్స్ పోయినవి. ఎన్.టి.రాజాపురం శివారు రామయ్యపాలెం గ్రామం నుండి గండేపల్లి జిరాక్స్ నిమిత్తం ది. 28-12-2023వ తేదీన వస్తూండగా మార్గం మధ్యలో పడిపోయినవి. **డాక్యుమెంట్ నెం. 2820/2001** కు గల డాక్యుమెంట్స్ పోయినవి. ఇవి ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

నా అడ్రసు:
**గొల్లవిల్లి చిన్న అప్పారావు
రామయ్యపాలెం, గండేపల్లి మండలం
కాకినాడ జిల్లా, సెల్: 8790814102**

పాస్‌పోర్టు పడిపోయినది

ది. 09-01-2024 సామంతకుర్తి సతీష్, తండ్రి: గోవిందు, ముమ్మిడివరం నగర పంచాయతీ, రజక వీధి వాసిని. నేను నా **పాస్‌పోర్టు నెం. ఎస్2641385** గల పాస్‌పోర్టును జిరాక్స్ తీయు నిమిత్తం ఇంటి నుండి బైక్‌పై హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. వెంటనే ఈ పాస్‌పోర్టు కోసం వెతకగా దొరకలేదు. నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థించుచున్నాను. అందజేసినవారికి తగు పారితోషికం ఇవ్వబడును.

**సామంతకుర్తి సతీష్
తండ్రి: గోవిందు, రజకవీధి, నగరపంచాయతీ,
ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్
కోనసీమ జిల్లా, సెల్: 99592 74227**